క్లుప్తంగా

అన్నదానం



జనగామ : పాతబీటు బజారులోని పందిరి మండపం వద్ద శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం మహాఅన్నదానం నిర్వహించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు ప్రతిరోజు తీరొక్క వంటకాలతో అన్నదానం చేస్తున్నారు. కార్యక్రమంలో బచ్చు అశోక్, శ్రీకాంత్, పాండు, హనుమంతారావు, ప్రవీణ్, గోవింద్, శివుడు, వేణు, సంతు, నర్సింహారావు, కిశోర్ తదితరులు ఉన్నారు.

విరాళం అందజేత

చిల్పూరు : మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న పెద్దమ్మతల్లి ఉత్సవాల నిర్వహణకు కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జ్ తీగల మహేందర్ ఆదివారం రూ.10 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో రవి, రాజు పాల్గొన్నారు.

హనుమాన్ స్వాముల ఇరుముడి ధారణ



నర్మెట : శివాలయంలో గురుస్వాముల ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ దీక్షా స్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గణపతి పూజ, యజ్ఞ క్రతువు, హనుమాన్ విగ్రహానికి చందనంతో ప్రత్యేక పూజలు, మహాశివుని(శివలింగాని)కి రుద్రాభిషేకం నిర్వహించి 45 మంది స్వాములకు ఇరుముడి ధారణ చేశారు. భీరయ్య, మల్లేషం, దీక్షా స్వాములు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

జనగామ రూరల్ : పట్టణంలో బతుకమ్మ కుంట వద్ద ఆదివారం మను మెటర్నిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 100 వాకర్స్‌కు ఉచితంగా బీపీ, ఆర్‌బీసీ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు చేశారు. ప్రతి ఒక్కకూ తమ ఆహార అలవాట్లు మార్చుకోవాలని డాక్టర్లు వంశీ, మనస్వీని సూచించారు.

పరామర్శ



జఫర్‌గఢ్ : మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన మామిండ్ల ఎల్లమ్మ ఆదివారం మృతి చెందింది. కాగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కార్యకర్తలతో కలసి, అలాగే బీజేపీ వరంగల్ ఎంపీ బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పార్టీ బృందంతో కలసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండలంలోని కడగుట్టతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మహేష్ నాయక్‌ను ఆదివారం ఆపార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్‌తో పాటు నాయకులు పరామర్శించారు. యాకేష్‌నాయక్, రమేష్, మచ్చ మల్లేష్, యాకూబ్ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



జనగామ రూరల్ : టీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీసీతారామచంద్ర స్వామివారి కల్యాణ తలంబ్రాల పంపిణీ పోస్టర్‌ను ఆదివారం పట్టణంలోని బతుకమ్మ కుంట వద్ద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అధికారి అవినాష్ మాట్లాడుతూ.. రాములోరి తలంబ్రాల కోసం ముందస్తుగా బుకింగ్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 91542 98762 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే యాత్ర

పాలకుర్తి : సైకిల్‌పై పర్యటిస్తూ.. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నట్లు సీఐ మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం పాలకుర్తి నుంచి ఎస్సై సాయిప్రసన్న కుమార్, కొడకండ్ల ఎస్సైశ్రావణ్ కుమార్‌లతో కలసి పలు గ్రామాల్లో పర్యటించారు. పాలకుర్తి సీఐ సైకిల్‌పై యాత్ర ఇద్దరు ఎస్సైలతో కలసి చేయడం స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

కేసీఆర్‌ను కలిసిన యూత్ నాయకుడు

జనగామ : సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లి ఫాంహౌజ్‌లో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను జనగామ పట్టణ బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్నట్టు చెప్పారు.

నర్మెట: జయంతి వేడుకలో అంబేద్కర్ యువజన సంఘం నేతలు



దేవరుప్పుల: అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నర్మెట: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు



చిల్పూరు: పల్లగుట్టలో..



అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలి

అంబేద్కర్ చూపిన అడుగుజాడల్లో నడవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా మండలాల్లో జరిగిన కార్యక్రమాల్లో దళిత, యువత, ప్రజా సంఘాల నాయకులు, ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



బచ్చన్నపేట: అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పలు సంఘాల నాయకులు



రఘునాథపల్లిలో..



జనగామ రూరల్: పీఆర్టీయూ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



లింగాలఘణపురంలో..



కొడకండ్ల: అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సురేష్‌నాయక్ తదితరులు



జనగామ: అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ప్రశాంత్‌రెడ్డి తదితరులు



తరిగొప్పుల: పోతారంలో..



చిల్పూరు: మల్కాపూర్‌లో కృష్ణారెడ్డి..



జనగామ: అంబేద్కర్ ఫొటో సాధన సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



జనగామ రూరల్: సీపీఎం ఆధ్వర్యంలో పూలమాల వేస్తున్న జిల్లా కార్యదర్శి కనకారెడ్డి



దేవరుప్పుల: కామారెడ్డిగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ సావిత్రి



జఫర్‌గఢ్: తమ్మడపల్లి(ఐ)లో నివాళులర్పిస్తున్న ఎంపీపీ సుదర్శన్, దళిత సంఘాల నాయకులు



బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దేవస్థాన చైర్మన్ కృష్ణ



పాలకుర్తిలో.. ఝాన్సీరాజేందర్ రెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్: బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ సురేష్‌కుమార్



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మార్కెట్ కార్యదర్శి భాస్కర్



ఘన్‌పూర్‌లో ఎంపీపీ కందుల రేఖ



రఘునాథపల్లి: శ్రీమన్నారాయణపురంలో ఉపాధి పనుల వద్ద అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కూలీలు

'అన్ని వర్గాలతో కాంగ్రెస్‌కు పూర్వవైభవం'



ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

దేవరుప్పుల : కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవానికి కలిసొచ్చే అన్ని వర్గాలను పార్టీలోకి స్వాగతిద్దామని ఆ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కోలుకొండలో మాజీ ఎంపీపీ కోతి ఉప్పలయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కామారెడ్డిగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేవరుప్పుల చౌరస్తాలో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, రాజేందర్‌రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కామారెడ్డిగూడేం, దేవరుప్పుల, కడవెండి గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పాలకుల విధానాలను నచ్చక ప్రజాపాలనను మెచ్చి వస్తున్న ప్రతిపక్షపార్టీల నాయకులను బేషరతుగా స్వాగతిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన శ్రేణులు అనసరమైన అపోహలకు గురికావద్దని సూచించారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్, పార్టీ మండల అధ్యక్షులు రాపక సత్యనారాయణ, నల్ల శ్రీరాములు, బీసీ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గణేష్, నాగరాజు, పీఏసీఎస్ మాజీ చైర్మన్, కాకిరాల హరిప్రసాద్‌రావు, ధర్మారెడ్డి, మండల నాయకులు తోటకూరి పాండు కృష్ణ, రెడ్డిరాజుల రమేష్, యాకస్వామి, లీనారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు

దేవరుప్పుల మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీలో బీఆర్‌ఎస్ నాయకుల చేరిక సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి హాజరయ్యారు. దేవరుప్పుల, గొల్లపల్లి గ్రామానికి చెందిన అసంతృప్తి నాయకులు తోటకూరి రమేష్, కడారి అంజయ్య తదితరులు చేరుకొని పార్టీ కోసం శ్రమించిన తమకు మండల బాధ్యులు సమాచారం ఇవ్వడంలేదని, గ్రామ నాయకులకు తెలియకుండా ప్రతిపక్ష పార్టీలను ఇష్టానుసారంగా చేర్చుకోవడం తగదని వాగ్వివాదానికి దిగారు. దీంతో స్టేజీ నిర్వాహకులు అసంతృప్తులకు పార్టీతో సంబంధం లేదనడంతో ఘర్షణ వాతావారణం, ఉద్రిక్తతలకు దారితీసింది. ఈక్రమంలో అసంతృప్తి నాయకులను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఫిర్యాదు మేరకు 15 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై న్యూసెన్స్(సమావేశానికి ఆటంకం) కేసు నమోదు చేసినట్టు ఎస్సై చెన్నకేశవులు తెలిపారు. కాగా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు సమావేశాలతోపాటు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్టు సీ-విజిల్‌యాప్ ద్వారా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్టు బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి తెలిపారు.

బాల్య స్నేహితుడికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

స్టేషన్‌ఘన్‌పూర్ : డివిజన్ కేంద్రానికి చెందిన సాంబారి శ్రీనివాస్ ఇటీవల రైలు ప్రమాదానికి గురై రెండు కాళ్లు కోల్పోయాడు. దీంతో అతడితో కలిసి 1990-91 బ్యాచ్ పదో తరగతి చదివిన బాల్య స్నేహితులు తమవంతుగా రూ.84వేలు సేకరించి చేయూతనిచ్చారు. బాల్యస్నేహితుడైన మంగు వేద ప్రకాష్ ఆధ్వర్యంలో తోటి విద్యార్థులు, మిత్రుల నుంచి సేకరించిన మొత్తాన్ని ఘన్‌పూర్‌లో శ్రీనివాస్ నివాసంలో ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో సాంబారి సత్యనారాయణ, మంగు వేదప్రకాష్, చిలగాని విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, ఫసిపాషా, తిరుపతి, శ్రీనివాస్, గట్టు మధు, పార్శి భువన్, సముద్రాల సారంగపాణి, మురళి, ప్రభాకర్, సురేష్‌రెడ్డి, రాజేశ్వరి, లక్ష్మి, అన్నపూర్ణ, పావని తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన 'మాదాసు'

స్టేషన్‌ఘన్‌పూర్ : బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్ ఆదివారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. మాదాసు వెంకటేష్ 2018 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ నుంచి టికెట్ ఆశించి రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. ఎన్నికల అనంతరం బీజేపీలో చేరి నియోజవకర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడి హోదాలో పనిచేశారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కాగా రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో మాదాసు తిరిగి స్వంత గూటికి బీజేపీ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తానని, నియోజవకర్గంలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కాగా మాదాసు బీజేపీలో చేరడంపై నియోజకవర్గంలోని పలువురు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'బీఆర్‌ఎస్‌కు మంచి రోజులు వస్తాయి'



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్‌నాయక్

చిల్పూరు : పదేళ్ల ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు అందజేసిన బీఆర్‌ఎస్ పార్టీ నుంచి నాయకులు వెళ్లి పోయినంత మాత్రాన ఏం కాదని మళ్లీ తిరిగి మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మంచిరోజులు వస్తాయని క్లస్టర్-4 ఇన్‌చార్జ్ మాలోత్ రమేశ్ నాయక్ అన్నారు. మండలంలోని కృష్ణాజీగూడెంలో ఆదివారం ఆ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు ఎడవెల్లి కృష్ణారెడ్డి, జనగామ యాదగిరి, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో బాపురెడ్డి, మచ్చ మల్లేషం, విష్ణు, రఘు, కర్ర మల్లారెడ్డి, గట్టుమల్లు, బుస్స యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



చిల్పూరు: కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

చిల్పూరు : వాహనదారులు ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలని రఘునాథపల్లి సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండలంలోని చిన్న పెండ్యాల జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్‌తో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాల్లో విలువైన వస్తువులు, నగదు తీసుకెళ్తే దానికి సంబంధించిన పత్రాలు, వివరాలు ఉండాలన్నారు. లేనిచో వాహనాలు సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు.

ఝాన్సీరెడ్డి వాహనం తనిఖీ

పాలకుర్తి టౌన్ : పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వాహనాన్ని ఆదివారం రాత్రి తనిఖీల్లో చేశారు. వాహనాన్ని తనిఖీ చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి నర్సయ్య ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టారు.

ఆర్టీసీ బస్సు ఢీ.. యువకుడి దుర్మరణం



ఘటనా స్థలిలో బస్సు, మృతుడు శ్రీధర్

రఘునాథపల్లి: హన్మకొండ-హైదరాబాద్ జాతీయ రహదారి నిడిగొండ వద్ద బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రయాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది. మండల పరిధి మేకలగట్టుకు చెందిన ఇల్లందుల యాదగిరి-పుష్ప దంపతుల చిన్న కుమారుడు ఇల్లందుల శ్రీధర్(26) హైదారాబాద్‌లో డెలివరీ బాయ్‌గా పని చేస్తూ అక్కడే ఉంటున్నాడు. ఆదివారం రాత్రి పనులు ముగించుకొని తన ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తుండగా నిడిగొండ బ్రిడ్జి సమీపానికి రాగానే హైదరాబాద్ నుంచి వస్తున్న హన్మకొండ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు ఢీ కొంది. దీంతో శ్రీధర్ అక్కడికక్కకడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని మృతదేహన్ని జనగామ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలకు చెందిన 1998-99 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం, 25 వసంతాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా చిన్ననాటి గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పూర్వ స్నేహితులంతా ఒకే వేదికపై కలుసుకోవడంతో ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకొని ప్రస్తుతం వారు చేస్తున్న పనుల గురించి చర్చించుకున్నారు. అలాగే అప్పటి చిలిపి పనులు, అల్లర్లు, పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం తమ బ్యాచ్ విద్యార్థులకు ఎవరికి ఆపద వచ్చినా ప్రగతి స్పోర్ట్స్ క్లబ్ స్నేహ పరపతి సంఘాల ద్వారా సహాయ పడుతూ, మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు బ్రహ్మచారి, చంద్రశేఖర్‌రావు, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ.. ఇద్దరికి తీవ్రగాయాలు

రఘునాథపల్లి : రఘునాథపల్లి-ఖిలాషాపూర్ రోడ్డులోని దాసన్నగూడెం క్రాస్ వద్ద ఆదివారం బైక్, కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని లక్ష్మీతండా శివారు రామచంద్రగూడెం గ్రామానికి చెందిన ఒట్టెం మహేందర్, మేకల ఉప్పలయ్య ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం మాదారం మీదుగా రఘునాథపల్లికి వెళ్తున్నారు. దాసన్నగూడెం క్రాస్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో రఘునాథపల్లి నుంచి ఖిలాషాపూర్ వైపునకు వస్తున్న కారు, బైక్‌ను ఢీ కొంది. దీంతో బైక్‌పై ఉన్న మహేందర్, ఉప్పలయ్యలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి క్షతగాత్రులను జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఉప్పలయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్సకు హైదరాబాద్‌కు తరలించారు.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి



భాస్కర్(ఫైల్)

జనగామ : జనగామ ఆర్టీసీ చౌరస్తాలో ఇటీవల జరిగిన దాడిలో గాయపడ్డ ఓ యువకుడు చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు సీఐ రఘుపతిరెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. జనగామలోని బాణాపురం ప్రాంతానికి చెందిన బోయిని భాస్కర్(22) శనివారం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. అదే రోజు అర్ధరాత్రి కర్ర కళాధర్, కుర్ర కమలాకర్, చిర్ర శ్రవన్‌లు కలిసి కారులో చౌరస్తా మీదుగా వెళ్తున్నారు. అదే సమయంలో అక్కడే ఉన్న భాస్కర్ వారు ప్రయాణిస్తున్న వాహనం అద్దాలు పగులగొట్టడంతో కోపోద్రిక్తులై కర్రలతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డ యువకుడిని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. అనంతరం పోలీసులు తల్లిదండ్రులకు సమాచారం అందించగా ప్రాథమిక వైద్యపరీక్షల చేసి, పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ భాస్కర్ మృతిచెందారు. తన కుమారుడి చంపాలనే ఉద్దేశంతోనే దాడి చేశారని మృతుడి తండ్రి కిష్టయ్య ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.